వచ్చేసింది.. కొలువుల రైలు!

రైల్వేలో కొలువుల జాతర ప్రారంభమైంది. లోకో పైలట్ దరఖాస్తులు ముగిశాయి. ఇప్పుడు టెక్నీషియన్ పోస్టులకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వీటికి ఎంపికైనవారు ఆకర్షణీయ వేతనం పొందవచ్చు!

గ్రేడ్-1, గ్రేడ్-3.. రెండు విభాగాల్లోనూ 9144 ఖాళీలు ఉన్నాయి. వీటిలో గ్రేడ్-3లోని 8052 పోస్టులకు పదో తరగతి తర్వాత నిర్దేశిత ట్రేడుల్లో ఐటీఐ పూర్తిచేసుకున్నవారు పోటీ పడవచ్చు. పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలతో నియామకాలుంటాయి.

అర్హతలు, ఆసక్తి ఉన్నవారు టెక్నీషియన్ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నియామకాలు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు(ఆర్ఆర్‌బీ)ల వారీ ఉంటాయి. పరీక్ష మాత్రం అందరికీ ఉమ్మడిగానే నిర్వహిస్తారు. అభ్యర్థులు ఏదో ఒక ఆర్ఆర్‌బీ పోస్టులకే దరఖాస్తు చేసుకోవాలి. అందులోని జోన్ల ప్రాధాన్యాన్ని ఎంచుకోవాలి. ఈ పరీక్షలను తెలుగు మాధ్యమంలోనూ రాసుకోవచ్చు.

గ్రేడ్-1, గ్రేడ్-3 రెండు పోస్టులకూ అవసరమైన విద్యార్హతలు ఉన్నవారు కావాలనుకుంటే రెండింటికీ విడిగా దరఖాస్తు చేసుకుంటే పరీక్ష రాయడానికి వీలుంటుంది.

గ్రేడ్-3 సిలబస్

■ మ్యాథమెటిక్స్: నంబర్ సిస్టం, బాడ్‌మాస్, డెసిమల్స్, భిన్నాలు, కసాగు, గసాభా, రేషియో అండ్ ప్రపోర్షన్, శాతాలు, మెన్సురేషన్, కాలం-పని, కాలం-దూరం, బారు, చక్ర వడ్డీలు, లాభ నష్టాలు, ఆల్జీబ్రా, చలన జ్యామితి, త్రికోణమితి, ప్రాథమిక సాంఖ్యక శాస్త్రం, ఘాతాలు, వయసు లెక్కలు, గడియారాలు, క్యాలెండర్లు, పైప్స్ అండ్ సిస్టర్న్స్.

జనరల్ ఇంటలిజెన్స్ అండ్ రీజనింగ్: అనాలజీలు, ఆల్ఫాబెటికల్ అండ్ నంబర్ సిరీస్, కోడింగ్ అండ్ డీకోడింగ్, మ్యాథమెటికల్ ఆపరేషన్స్, రిలేషన్‌షిప్స్, సిలాజిజం, జంబ్లింగ్, వెన్ డయాగ్రాం, డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ సఫిషియన్సీ, కన్‌క్లూజన్స్ అండ్ డెసిషన్ మేకింగ్, పోలికలు- భేదాలు, అనలిటికల్ రీజనింగ్, క్లాసిఫికేషన్, డైరెక్షన్స్, స్టేట్‌మెంట్-ఆర్గ్యుమెంట్లు, అజంప్షన్లు.

జనరల్ సైన్స్: పదో తరగతి సిలబస్ స్థాయిలో.. ఫిజిక్స్, కెమిస్ట్రీ, లైఫ్ సైన్సెస్ అంశాల్లో ప్రశ్నలు అడుగుతారు.

జనరల్ అవేర్‌నెస్: సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు, సంస్కృతి, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు, ఎకనామిక్స్, పాలిటిక్స్, ఇతర ముఖ్యమైన అంశాల్లో తాజా పరిణామాలపై ప్రశ్నలు వస్తాయి.

ముఖ్య సమాచారం

దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 8
దరఖాస్తు ఫీజు: గ్రేడ్-1, గ్రేడ్-3 దేనికైనా.. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, ట్రాన్స్‌జెండర్, ఈబీసీలకు రూ.250. వీరు సీబీటీకి హాజరైతే బ్యాంకు ఛార్జీలు మినహాయించి, మిగిలిన ఫీజు వెనక్కి చెల్లిస్తారు. ఇతర వర్గాల వారికి ఫీజు రూ.500. వీరు సీబీటీకి హాజరైతే రూ.400ల్లో బ్యాంకు ఛార్జీలు మినహాయించి మిగిలినవి వెనక్కి ఇస్తారు.
పరీక్షలు: అక్టోబరు నుంచి డిసెంబరులోగా నిర్వహించవచ్చు.
వెబ్‌సైట్: https://rrbsecunderabad.gov.in/

పోస్టు: టెక్నీషియన్ గ్రేడ్-3

ఖాళీలు: 8052. (బ్లాక్ స్మిత్, బ్రిడ్జ్, క్యారేజ్ అండ్ వ్యాగన్, క్రేన్ డ్రైవర్, డీజిల్ (ఎలక్ట్రికల్), డీజిల్ (మెకానికల్), ఎలక్ట్రికల్, ఈఎంయూ, ఫిట్టర్, రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, పర్మనెంట్ వే, రివటర్, ఎస్ అండ్ టీ, ట్రాక్ మెషీన్, టర్నర్, వెల్డర్ ట్రేడులు/ విభాగాల్లో ఉన్నాయి.
విద్యార్హత: పదో తరగతి తర్వాత సంబంధిత ట్రేడులు/విభాగాల్లో ఐటీఐ.
వయసు: జులై 1, 2024 నాటికి 18-33 ఏళ్ల మధ్యలో ఉండాలి.
వేతనం: గ్రేడ్-3 టెక్నీషియన్ అవకాశం వచ్చినవారికి లెవెల్-2 జీతం అందుతుంది. వీరికి రూ.19,900 మూల వేతనంతో డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు దక్కుతాయి. అన్నీ కలిపి మొదటి నెల నుంచే సుమారు రూ.40 వేల జీతం పొందవచ్చు. అనుభవం, అంతర్గత పరీక్షలతో గ్రేడ్-2, గ్రేడ్-1 టెక్నీషియన్లుగా పదోన్నతులు పొందవచ్చు.
పరీక్ష: ఆన్‌లైన్‌లో వంద మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. వంద ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 90 నిమిషాలు. మ్యాథమెటిక్స్ 25, జనరల్ ఇంటలిజెన్స్ అండ్ రీజనింగ్ 25, జనరల్ సైన్స్ 40, జనరల్ అవేర్‌నెస్‌లో 10 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి.
◗ గ్రేడ్-1, గ్రేడ్-3 పరీక్షల్లో అర్హత సాధించడానికి అన్ రిజర్వ్‌డ్, ఈడబ్ల్యూఎస్‌లు 40, ఓబీసీ(ఎన్‌సీఎల్), ఎస్సీలు 30, ఎస్టీలు 25 మార్కులు పొందాలి. ఇలా అర్హత మార్కులు సాధించిన అభ్యర్థులను మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ధ్రువ పత్రాలు పరిశీలించి, వైద్య పరీక్షలు నిర్వహించి, అన్ని విభాగాల్లోనూ అర్హత సాధిస్తే ఉద్యోగంలోకి తీసుకుంటారు.
◗ గ్రేడ్-1, గ్రేడ్-3 రెండు పరీక్షల్లోనూ ప్రతి తప్పు సమాధానానికీ 1/3 వంతు మార్కు తగ్గిస్తారు.
◗ పై రెండు పోస్టులకూ ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు మూడేళ్లు, దివ్యాంగులకు పది నుంచి పదిహేనేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు వర్తిస్తుంది.

గ్రేడ్-3 సన్నద్ధత

▲ ఈ పరీక్షలకు కనీసం ఏడు నెలల నుంచి పది నెలల వ్యవధి ఉంది. అభ్యర్థులకు ఈ సమయం బాగా కలిసొచ్చే అంశం. ఇటీవలే కోర్సులు పూర్తిచేసుకున్న తాజా అభ్యర్థులు సైతం ఈ వ్యవధిలో పరీక్షకు సమగ్రంగా సన్నద్ధం కావచ్చు.
▲ ప్రకటనలో సిలబస్ వివరాలు పేర్కొన్నారు. వాటిని క్షుణ్నంగా పరిశీలించాలి.
▲ వ్యవధి ఎక్కువ రోజులే ఉన్నందున ఏదైనా విభాగంలోని ఒక అంశాన్నే తీసుకుని మూడు రోజుల కేటాయించుకోవచ్చు. ప్రాథమికాంశాల నుంచి ప్రారంభించి, పూర్తిగా చదవాలి. అందులో వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేయాలి. అలాగే ముఖ్యాంశాలు నోట్సు రాసుకోవాలి.
▲ నాలుగు నెలల్లో సిలబస్ మొత్తం క్షుణ్నంగా చదువుకుంటూ, మాదిరి ప్రశ్నలు సాధన చేయడం పూర్తవుతుంది. అనంతరం పాత ప్రశ్నపత్రాలను పరిశీలించాలి. పరీక్ష కోణంలో ఆలోచించి, ఏ అంశాలకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకుని, మళ్లీ చదవడం, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధించడం చేయాలి.
▲ ఎక్కువ వ్యవధి ఉంది కాబట్టి కనీసం వంద మాక్ టెస్టులు రాయడానికి కుదురుతుంది. చివరి రెండు నెలలు మాక్ టెస్టులు రాయడానికి, వాటి ఫలితాలు విశ్లేషించుకుని, తప్పులు పునరావృతం కాకుండా చూసుకుని, స్కోరు పెంచుకోవడానికి కృషి చేయాలి.
▲ రుణాత్మక మార్కులు ఉన్నందున సమాధానం తెలియని ప్రశ్నలను వదిలేస్తేనే మంచిది.
▲ ప్రతి ప్రశ్నకు 54 సెకన్ల సమయం దక్కుతుంది. కొన్నింటికి ఈ వ్యవధి సరిపోకపోవచ్చు. అందువల్ల వేగానికి ప్రాధాన్యముందని గ్రహించాలి. మెలకువలు పాటించి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
▲ ఈ పరీక్షతో నియామకాలు పూర్తికాగానే మళ్లీ ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అందువల్ల ఈ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుంటే విజయాన్ని సొంతం చేసుకోవచ్చు.
▲ మ్యాథమెటిక్స్ విభాగంలో ప్రశ్నలకు ఆబ్జెక్టివ్ అరిథ్‌మెటిక్ -ఆర్ఎస్ అగర్వాల్ పుస్తకం సరిపోతుంది. ఈ విభాగంలో త్రికోణమితి, ఆల్జీబ్రా.. మొదలైన అంశాల కోసం పదో తరగతి గణిత పుస్తకాన్ని బాగా చదివి, వీలైనన్ని ప్రశ్నలు సాధన చేయాలి.
▲ జనరల్ ఇంటలిజెన్స్ అండ్ రీజనింగ్ విభాగానికి ఆర్ఎస్ అగర్వాల్ రీజనింగ్ పుస్తకం లేదా ఏదైనా తీసుకోవచ్చు. అయితే ఏ పుస్తకం చదివినప్పటికీ పరీక్షలో పేర్కొన్న అంశాలకే పరిమితమై, వాటినే అధ్యయనం చేయాలి.
▲ జనరల్ సైన్స్‌పై ప్రత్యేక దృష్టి అవసరం. వంద మార్కుల పరీక్షలో ఈ విభాగానికే 40 కేటాయించారు. అందువల్ల వీలైనన్ని ఎక్కువ మార్కులు పొందాలి. 8,9,10 తరగతుల భౌతిక, రసాయన, జీవశాస్త్రాల పుస్తకాలు బాగా చదవాలి. అలాగే ఈ విభాగాల్లో ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ పాత, మాదిరి ప్రశ్నలు బాగా చదివితే గరిష్ఠ మార్కులకు అవకాశం దక్కుతుంది.
▲ జనరల్ అవేర్‌నెస్ కోసం ఏదైనా వార్తాపత్రికను చదువుతూ ముఖ్యాంశాలు నోట్సు రాసుకోవాలి. సిలబస్‌లో పేర్కొన్న అంశాలకు చెందిన తాజా వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తే సరిపోతుంది.

టెక్నీషియన్ గ్రేడ్-1

ఖాళీలు: 1092 (ఇవన్నీ సిగ్నల్ విభాగంలోనే ఉన్నాయి)
విద్యార్హత: ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ ఇన్‌స్ట్రుమెంటేషన్ వీటిలో ఏదైనా ఒక సబ్జెక్టుతో బీఎస్సీ/డిప్లొమా/బీఈ/బీటెక్.
వయసు: జులై 1, 2024 నాటికి 18-36 ఏళ్ల మధ్యలో ఉండాలి.
వేతనం: గ్రేడ్-1 టెక్నీషియన్ సిగ్నల్ పోస్టులకు ఎంపికైతే లెవెల్-5 జీతం చెల్లిస్తారు. వీరికి రూ.29,200 మూల వేతనంతోపాటు డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు ఉంటాయి. మొదటి నెల నుంచే సుమారు రూ.60 వేల జీతం పొందవచ్చు.
పరీక్ష: కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో వంద మార్కులకు నిర్వహిస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. వంద ప్రశ్నలు వస్తాయి. వ్యవధి 90 నిమిషాలు. జనరల్ అవేర్‌నెస్ 10, జనరల్ ఇంటలిజెన్స్ అండ్ రీజనింగ్ 15, కంప్యూటర్ అప్లికేషన్స్ బేసిక్స్ 20, మ్యాథమెటిక్స్ 20, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో 35 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు వస్తాయి.

ఓరియంటల్ ఇన్సూరెన్స్‌లో చేరతారా?

ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 100 స్కేల్-1 క్యాడర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అభ్యర్థులను మూడు దశల్లో జరిగే ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తారు.

మొత్తం పోస్టుల్లో అన్‌రిజర్వుడ్‌కు 45, ఈడబ్ల్యూఎస్‌కు 9, ఓబీసీలకు 26, ఎస్సీలకు 7, ఎస్టీలకు 13 కేటాయించారు. 31.12.2023 నాటికి అభ్యర్థుల వయసు 21-30 సంవత్సరాల మధ్య ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10 ఏళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల ఉద్యోగులకు 8 ఏళ్ల సడలింపు ఉంటుంది.

ఏ పోస్టులు? ఎన్ని?

1. అకౌంట్స్-20: 31.12.2023 నాటికి బీకామ్ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 55 శాతం సరిపోతుంది. లేదా ఎంబీఏ (ఫైనాన్స్) ఉత్తీర్ణులు కావాలి. లేదా ఐసీఏఐ నుంచి కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ పూర్తిచేయాలి.

2. యాక్చూరియల్-5: స్టాటిస్టిక్స్/ మ్యాథమెటిక్స్/ యాక్చూరియల్ సైన్స్ డిగ్రీ 60 శాతం మార్కులతో పాసవ్వాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 55 శాతం. లేదా స్టాటిస్టిక్స్/ మ్యాథమెటిక్స్/ యాక్చూరియల్ సైన్స్ మాస్టర్ డిగ్రీ చదవాలి.

3. ఇంజినీరింగ్-15: బీఈ/ బీటెక్ ఇన్ ఆటోమొబైల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్/ కెమికల్/ పవర్/ ఇండస్ట్రియల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ 60 శాతం మార్కులతో, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో పాసవ్వాలి. లేదా ఎంఈ/ఎంటెక్ ఇన్ ఆటోమొబైల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్/ కెమికల్/ పవర్/ ఇండస్ట్రియల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ చేయాలి.

4. ఇంజినీరింగ్ (ఐటీ)-20: బీఈ/ బీటెక్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ 60 శాతం మార్కులతో, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వాలి. లేదా ఎంఈ/ ఎంటెక్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పాసవ్వాలి.

5. మెడికల్ ఆఫీసర్-20: ఎంబీబీఎస్/ బీడీఎస్ లేదా తత్సమాన విదేశీ డిగ్రీలు పూర్తిచేయాలి. నేషనల్ మెడికల్ కమిషన్‌లో రిజిస్టర్ కావాలి.

6. లీగల్-20: లా డిగ్రీ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలి. ఎస్సీ/ఎస్టీలకు 55 శాతం సరిపోతుంది.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.250 + జీఎస్టీ అదనం. ఇతరులకు రూ.1000 + జీఎస్టీ అదనం.
ఎంపిక: అభ్యర్థుల ఎంపిక మూడు దశల్లో జరుగుతుంది. ఫేజ్-1లో ప్రిలిమినరీ, ఫేజ్-2లో మెయిన్స్, ఫేజ్-3లో ఇంటర్వ్యూ ఉంటాయి.
ప్రిలిమినరీ పరీక్ష: ఆబ్జెక్టివ్ విధానంలో ఆన్‌లైన్‌లో 100 మార్కులకు ఉంటుంది. దీంట్లో 3 సెక్షన్లు, ఒక్కోదానికి నిర్దిష్ట సమయం ఉంటాయి.
1. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 30 మార్కులు, 20 నిమిషాలు, ఇంగ్లిష్‌లో ఉంటుంది.
2. రీజనల్ ఎబిలిటీ 35 మార్కులు, 20 నిమిషాలు, ఇంగ్లిష్/హిందీ.
3. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 35 మార్కులు, 20 నిమిషాలు, ఇంగ్లిష్/ హిందీ.
అభ్యర్థులు ప్రతి సెక్షన్‌లోనూ కనీస అర్హత మార్కులు సాధించాలి. పాసైనవారిని 1:20 నిష్పత్తిలో మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు.

100 ఆఫీసర్ పోస్టులు

మెయిన్ పరీక్ష: ఆన్‌లైన్‌లో ఆబ్జెక్టివ్ టెస్ట్ 200 మార్కులకు, డిస్క్రిప్టివ్ 30 మార్కులకు ఉంటుంది. ఆబ్జెక్టివ్ పూర్తయిన తర్వాత వెంటనే డిస్క్రిప్టివ్ మొదలవుతుంది. కంప్యూటర్‌పై టైప్ చేయడం ద్వారా డిస్క్రిప్టివ్ రాయాలి. వ్యవధి రెండున్నర గంటలు. ప్రతి సెక్షన్‌కు నిర్దిష్ట సమయం ఉంటుంది.
1: టెస్ట్ ఆఫ్ రీజనింగ్, ఆబ్జెక్టివ్, 40 మార్కులు, ఇంగ్లిష్/హిందీ, 30 నిమిషాలు.
2: టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ లాంగ్వేజ్, ఆబ్జెక్టివ్, 40 మార్కులు, ఇంగ్లిష్/హిందీ, 30 నిమిషాలు.
3: టెస్ట్ ఆఫ్ జనరల్ అవేర్‌నెస్, ఆబ్జెక్టివ్, 40 మార్కులు, ఇంగ్లిష్/హిందీ, 25 నిమిషాలు.
4: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఆబ్జెక్టివ్, 40 మార్కులు, ఇంగ్లిష్/హిందీ, 30 నిమిషాలు.
5: సంబంధిత విభాగానికి చెందిన టెక్నికల్ అండ్ ప్రొఫెషనల్ పరిజ్ఞానంపై ఆబ్జెక్టివ్ ప్రశ్నలు, 40 మార్కులు, ఇంగ్లిష్/హిందీ, 35 నిమిషాలు.
డిస్క్రిప్టివ్ టెస్ట్: ఇంగ్లిష్ లాంగ్వేజ్- 30 మార్కులు (లెటర్ రైటింగ్-10, ఎస్సే 20 మార్కులు). వ్యవధి 30 నిమిషాలు. ఆన్‌లైన్ విధానంలో ఉంటుంది.
మెయిన్స్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.
◗ డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో సాధించిన మార్కులను తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు.
◗ ప్రిలిమినరీ, మెయిన్స్‌లోని ఆబ్జెక్టివ్ టెస్ట్‌ల్లో ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు.
ఇంటర్వ్యూ: ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూలకు 80:20 వెయిటేజీ ఉంటుంది. రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీ, చిరునామాలను కాల్ లెటర్ ద్వారా తెలియజేస్తారు. వీటిని సంస్థ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. మెయిన్స్, ఇంటర్వ్యూల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.
ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలు:
ఆంధ్రప్రదేశ్‌లో: విజయవాడ, విశాఖపట్నం, ఒంగోలు.
తెలంగాణలో: హైదరాబాద్/రంగారెడ్డి, వరంగల్.
◗ మెయిన్స్ పరీక్షను తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌లో మాత్రమే నిర్వహిస్తారు.
◗ ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ (ఎన్‌సీఎల్)/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ప్రీ ఎగ్జామినేషన్ శిక్షణ ఉంటుంది. దరఖాస్తు సమయంలోనే అభ్యర్థులు ఈ శిక్షణపై తమ అభ్యర్థనను తెలియజేయాలి. శిక్షణకు ఎంపికైనవారి వివరాలను అభ్యర్థుల ఈమెయిల్/ మొబైల్ నంబర్లకు తెలియజేస్తారు

దరఖాస్తుల ప్రారంభం: 21.03.2024
దరఖాస్తుకు చివరి తేదీ: 12.04.2024
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in

ఏది ఎంచుకోవాలి?

ఆపరేషన్స్ ఇంజినీర్‌గా పదేళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం బీబీఏ మూడో సంవత్సరం చదువుతున్నా. తర్వాత ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో దేన్ని ఎంచుకోవచ్చు? వీటిని దూరవిద్యలో చదవొచ్చా? - ఎస్.రవిశంకర్

■ మీరు ఇంజినీరింగ్ డిప్లొమా చదివి, ఉద్యోగం చేస్తున్నారని అనుకుంటున్నాం. బీబీఏను రెగ్యులర్‌గా చదువుతున్నారా? దూరవిద్యలోనా? ఆపరేషన్స్ ఇంజినీర్‌గా ఏ సంస్థలో, ఏ విభాగంలో పనిచేశారో/ పని చేస్తున్నారో చెప్పలేదు. యూనివర్సిటీలు ఇచ్చే ఎంబీఏ డిగ్రీకీ, ఏఐసీటీఈ అనుమతి ఉన్న రెండేళ్ల పీజీడీఎంకూ మధ్య తేడా లేదు. ఎంబీఏ డిగ్రీని ప్రభుత్వ/ ప్రైవేటు / డీమ్డ్ టుబీ యూనివర్సిటీలు ఇస్తే, పీజీడీఎం సర్టిఫికెట్‌ను మీరు చదివిన విద్యాసంస్థ ఇస్తుంది. కొంతకాలం క్రితం వరకు ఐఐఎంలు కూడా పీజీడీఎం సర్టిఫికెట్‌ను మాత్రమే ఇచ్చేవి. ఇప్పటికీ ఏఐసీటీఈ గుర్తింపు ఉన్న చాలా బిజినెస్ స్కూల్స్ పీజీడీఎం సర్టిఫికెట్‌ని ఇస్తున్నాయి. అందుకని మీరు ఎంబీఏ చేసినా, రెండేళ్ల పీజీడీఎంను రెగ్యులర్‌గా చేసినా మీ ఉద్యోగావకాశాలకు ఇబ్బంది లేదు.

ఎంబీఏ డిగ్రీని దూరవిద్యా విధానంలో కూడా చదవొచ్చు. ఎంబీఏ కానీ, పీజీడీఎం కానీ అత్యుత్తమ విద్యాసంస్థ నుంచి చేస్తేనే క్యాంపస్ రిక్రూట్‌మెంట్ అవకాశాలు ఎక్కువ. చాలా ప్రైవేటు విద్యాసంస్థలు ఒక సంవత్సరం పీజీడీఎం సర్టిఫికెట్లు కూడా ఇస్తున్నాయి. కానీ అలాంటి డిప్లొమాలు ఎంబీఏకు సమానం కాదు. పీజీడీఎం చదివి, భవిష్యత్తులో పీహెచ్‌డీ చేయాలనుకుంటే కొన్ని యూనివర్సిటీలు మీ పీజీడీఎం ప్రోగ్రాం, ఎంబీఏ ప్రోగ్రాంకు సమానం అని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఇచ్చిన ధ్రువపత్రాన్ని అడుగుతున్నాయి. ప్రైవేటు రంగంలో ఉద్యోగాలకు ఈ ధ్రువపత్రం అవసరం లేదు. మీకు పది సంవత్సరాల ఉద్యోగానుభవం ఉంది కాబట్టి ఎంబీఏ/ పీజీడీఎం చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది. మేనేజ్‌మెంట్, ఇంజినీరింగ్‌లకు సంబంధించిన ప్రొఫెషనల్ కోర్సులను రెగ్యులర్ విధానంలో చదివితే, నైపుణ్యాలు పెరగడం వల్ల మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ట్రూజెట్ ఇంటర్న్‌షిప్‌లు

విశాఖపట్నంలో

మార్కెటింగ్ మేనేజర్

సంస్థ: బిల్ట్‌జ్‌మార్ట్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: మార్చి 19
అర్హతలు: బిజినెస్ అనాలిసిస్, క్లయింట్ రిలేషన్‌షిప్, సీఆర్ఎం, డిజిటల్ మార్కెటింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెట్ అనాలిసిస్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్
☛ internshala.com/i/105cbd

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: డిజిటల్ వర్డ్ ఆఫ్ మౌత్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: మార్చి 22
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సెర్చ్‌ఇంజిన్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f2d85d

హైదరాబాద్‌లో

లీడ్ జనరేషన్

సంస్థ: టీ-హబ్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: మార్చి 19
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, కేన్వా, లీడ్ జనరేషన్, మార్కెట్ రిసెర్చ్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఆపరేషన్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/efee66

మార్కెటింగ్

సంస్థ: స్కైలార్క్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: మార్చి 19
అర్హతలు: మార్కెట్ అనాలిసిస్, మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/cba681

సింప్లిఫై సొల్యూషన్స్

1. గ్రాఫిక్ డిజైన్

స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: మార్చి 22
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ప్రీమియర్ ప్రో, కోరల్‌డ్రా నైపుణ్యాలు
☛ internshala.com/i/71927c

2. కంటెంట్ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: మార్చి 22
అర్హతలు: కంటెంట్ రైటింగ్ నైపుణ్యం ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/305db7

లోగో డిజైన్

సంస్థ: పిక్సెల్ ఫ్యూషన్
స్టైపెండ్: నెలకు రూ.9,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: అడోబ్ క్రియేటివ్ సూట్, ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, ఎక్స్‌డీ, కేన్వా నైపుణ్యాలు
☛ internshala.com/i/2276a3

ది అఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్

1. వెబ్ డెవలప్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: సీఎస్ఎస్, హెచ్‌టీఎంఎల్, జావాస్క్రిప్ట్, మైఎస్‌క్యూఎల్, నోడ్.జేఎస్, రియాక్ట్ జేఎస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/171aca

2. డేటా అనలిటిక్స్

స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: డేటా అనాలిసిస్, డేటా అనలిటిక్స్, గూగుల్ అనలిటిక్స్, గూగుల్ వర్క్‌స్పేస్, ఎంఎస్-ఎక్సెల్, పవర్ బీఐ, ఎస్‌క్యూఎల్
☛ internshala.com/i/1f4cce

3. మార్కెటింగ్

స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫేస్‌బుక్ యాడ్స్, గూగుల్ సూట్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/3e5f03

4. వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, హిందీ, తెలుగు మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/f9ef87

5. జనరల్ మేనేజ్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: మార్చి 28
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/877ba2

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

కోల్ ఇండియాలో మెడికల్ స్పెషలిస్టులు

కోల్ ఇండియా లిమిటెడ్, కోల్‌కతా - 72 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
1. (ఎ) మెడికల్ స్పెషలిస్ట్
2. (బి) మెడికల్ స్పెషలిస్ట్
3. సీనియర్ మెడికల్ ఆఫీసర్
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత వి